


నేటి దినపత్రిక


# సూర్య

www.suryaa.com

నిజామాబాద్

కామారెడ్డి

సోమవారం 18 ఆగస్టు 2025 4 పేజీలు



## కొత్త రేషన్ కార్డుదారులకు

# పథకాల అమలు...???

- కొత్త రేషన్ కార్డుదారులకు రేవంత్ సర్కార్ శుభవార్త
- రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్
- సర్పంచ్ ఎన్నికల ముందే అమలుకు ప్రణాళిక
- ఆగస్టు 31లోపు ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశాలు
- ఆర్థిక ఉపశమనం లక్ష్యంగా సంక్షేమ పథకాలు
- సన్నాహాలు వేగం చేసిన ప్రభుత్వం

2లో

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

తాజాగా రేషన్ కార్డులు పొందిన కుటుంబాలకు శుభవార్త... వారికోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నెలాఖరుకే ముఖ్య పథకాల అమలు చేయాలని తుది నిర్ణయం తీసుకుంది. ముఖ్యంగా, ప్రతి కుటుంబానికి రూ.500కే సబ్సిడీ గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించడానికి అధికార యంత్రాంగం పూర్తి స్థాయిలో కసరత్తు చేస్తోంది. ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం, సెప్టెంబర్ నెలలో సర్పంచ్ ఎన్నికలు జరిగే అవకాశం ఉండటంతో, ఆ ముందుగానే లబ్ధిదారులకు ప్రయోజనాలు అందేలా చర్యలు వేగవంతం చేశారు. గ్రామీణ పట్టణ ప్రాంతాలన్నింటిలోనూ కొత్త రేషన్ కార్డుదారుల జాబితా సిద్ధం చేసి, లబ్ధిదారుల వివరాలను సంబంధిత శాఖలు సమన్వయంతో ఖరారు చేస్తున్నాయి.



## కాకతీయులు నిర్మించిన డిచ్‌పల్లి

# రామాలయం అద్భుతం

- 17వ శతాబ్దంలో నిర్మాణం - నల్ల రాతితో కట్టిన ఆలయం



**సూర్య మోపాల్**

నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లి గ్రామములో ఉన్న ఈ రామాలయంను తెలంగాణ భద్రాచలం అని కూడ పిలుస్తారు. ఇది జిల్లాలోప్రధానమైన ప్రాచీన ఆలయాలలో ఒకటి. ఈ దేవాలయాన్ని 17వ శతబ్దంలో కాకతీయుల శైలిలో నిర్మించినట్లు శిల్ప కళ నిపుణులు చెపుతారు. ఆలయ నిర్మాణం మొత్తం నల్లరాతితో (బస్టార్ రాయి) కట్టబడింది. అందుకే దీనిని బ్లాక్‌స్టోన్ టెంపుల్ అని కూడ పిలుస్తారు. ఆలయం చుట్టు ఉన్న శిల్పాలు, గర్భ గుడి నిర్మాణం, శిల్పకళా నైపుణ్యం కాకతీయుల కాలం శైలిని ప్రతిబింబిస్తాయి. గర్భ గుడిలో (మిగతా 2లో)



## నేడు నిజాంసాగర్ ప్రాజెక్టు

# గేట్లు ఎత్తే అవకాశం

- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - ఏఈఈ సాకేత్
- ప్రాజెక్టులోకి 49 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

**సూర్య నిజాంసాగర్**

నేడు నిజాంసాగర్ ప్రాజెక్టు వరద గేట్లను ఏ క్షణంలోనైనా ఎత్తే అవకాశం ఉందని నీటిపారుదల శాఖ ఏఈఈ సాకేత్ ఆదివారం సాయంత్రం తెలిపారు. ప్రాజెక్టులోకి ఎగువ భాగంలో నుండి 49 వేల క్యూసెక్కుల వరద నీరు ఇన్ ఫ్లో గ వచ్చి చేరుతుందన్నారు. ఆదివారం సాయం త్రం 6 గంటల వరకు ప్రాజెక్టులో ప్రాజెక్టు నీటిమట్ట సామర్థ్యం 1405 అడుగులకు గాను (మిగతా 2లో)



# పర్యాటకుల తాకిడి...

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి పెద్ద చెరువు అలుగు మారడంతో రెండు రోజులు హాలిడేస్ రావడంతో పట్టణంలోని పిల్లలు పెద్దలు అందరూ ఫ్యామిలీతో పెద్ద చెరువు దగ్గర జలకాలాటలు ఆడుతూ కేరింతలతో సందడి చేశారు భారీ జనంతో పర్యటకుల తాకిడితో అక్కడ పోలీసులు గస్తీ నిర్వహిస్తున్నారు.



# కొత్త రేషన్ కార్డుదారులకు పథకాల అమలు...???



**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

**- అధికారుల సూచనలు**

ప్రభుత్వం ప్రకటించిన ఈ పథకాలను పొందడానికి, కొత్త రేషన్ కార్డు కలిగిన కుటుంబాలు తమ సమీప ప్రజాపాలన కేంద్రాలు (మీ సేవ/ప్రజా సదన్)లో దరఖాస్తులు సమర్పించాలని అధికారులు స్పష్టం చేశారు. దరఖాస్తు సమయంలో రేషన్ కార్డు, ఆధార్ కార్డు, మొబైల్ నంబర్, బ్యాంక్ ఖాతా వివరాలు తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుంది.

**- సంక్షేమమే లక్ష్యం**

ప్రభుత్వ వర్గాలు చెబుతున్న వివరాల ప్రకారం, కొత్త రేషన్ కార్డులు పొందిన కుటుంబాలు ఆర్థికంగా వెనుకబడినవని గుర్తించి, వారికి తక్షణ ఉపశమనం కలిగించడమే ఈ నిర్ణయానికి కారణమని తెలుస్తోంది. దీంతో గ్యాస్ సిలిండర్ ధరల భారాన్ని తగ్గించడం, అలాగే విద్యుత్ బిల్లులు తగ్గించడం ద్వారా కుటుంబాలకు గణనీయమైన ఆర్థిక ఉపశమనం లభించనుంది.

**- ఈ నెలాఖరుకే పూర్తి**

రాష్ట్రవ్యాప్తంగా ఈ ప్రక్రియను ఆగస్టు 31లోపే పూర్తి చేయాలని రేవంత్ సర్కార్ ఆదేశాలు జారీ చేసింది. తద్వారా, సెప్టెంబర్‌లో ఎన్నికల ప్రక్రియ ప్రారంభమయ్యేలోపు అన్ని లబ్ధిదారులకు పథకాల ప్రయోజనాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నారు.

# కాకతీయులు నిర్మించిన డిచ్‌పల్లి రామాలయం అద్భుతం

***(మొదటి పేజి తరువాయి)***

శ్రీ సీతా రామాలక్ష్మల విగ్రహాలు ప్రతష్టించారు.ఆలయ ప్రాంగణంలో  హనుమాన్ విగ్రహం ప్రత్యేక ఆకర్షణ. ఆలయానికి ఒక ప్రకార ద్వారం ఉంటుంది. రాతి స్తంభాలపై రామాయణం లోని శిల్పాలు చెక్కబడ్డాయి.గోడలపై దేవతలు, పురుషులు, వింత వస్తువుల శిల్పాలు ఉన్న శిల్పకలావిభక్తి స్పష్టంగా కనిపిస్తుంది. లహారపు రాతితో కూడిన నిర్మాణం, నమూనాలు, తెరెనాళ్ళు, వీటన్ని అత్యంత సృజనత్మకంగా చెక్కబడి ఉన్నాయి.దేవతులు, జీవులు, జంతువులు,అందం తో కూడిన రక రకాల శిల్పాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.కోటటి వాతావరణంలో నిర్మిత గోపురాలు పక్కన ఉన్న సరస్సు, గోడల రాలేటి చిత్రణలు చెబుతున్నది.14 శతబ్దములో కాకతీయ రాజులు నిర్మించిన ఆలయం ఇది నిజామాబాద్ ప్రాంతంలో అత్యంత పురాతన దేవాలయంలో ఒకటి.ఈ ఆలయం చుట్టు పోర్ట్ వంటి గోడల నిర్మాణం ఉండడం వలన ఖజూరాహో నిజామాబాద్, ఖిల్లా రామాలయం అని పిలుస్తారు.శిల్పకళ మొదలైన అలంకారణలు ఖజూరహో శైలికి సమానం. దారిలో మెట్లు 105మెట్లు, పేదల కోసం పిడిగహి, ముందు గోపుర ప్రవేశ మార్గం కనుగొనవచ్చు. 1942లో గాడి దేవతల ప్రతిష్ట రామ, సీత, లక్ష్మణ, హనుమాన్ విగ్రహాలు, ఆ సంవత్సరంలో మాత్రమే స్థాపించబడ్డాయి.శిల్ప కళలో ఉన్న అనేక ఉదత్త శిల్పాలు దేవతలు జీవ రూపాలతో పాటు ఖాజురహో శైలిలో కొన్ని ఏరోనాటిక్ శిల్పాలు కూడ ఉన్నాయి.వర్ష కాలంలో ఆలయం చుట్టూ నీరు చేరి దీన్ని ఒక ద్వీపంలా కనిపిస్తుంది. రామాలయం ఒక కళత్మాకంగా అద్భుతమైన కాకతీయ శిల్ప ఆలయంగా నిలిచింది. బస్తాల్ రాతితో నిర్మించబడిన ఖాజురహో శైలిలో శిల్పాలు, కోట వాతావరణం, నీటి చుట్టూ వచ్చే వసంతం ఇవన్నీ దాని ప్రత్యేకతను తెలియజేస్తాయి. ఏది ఏమైన కాకతీయుల కాలం నాటి రాతితో కట్టిన దేవాలయలు అద్భుతం.

## రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలలో మాజీ ఎంపీపీతో బిజెపి రాష్ట్ర నాయకులు పైడి ఎల్లారెడ్డి

**- గుడి అభివృద్ధి కొరకు 2,00,000 రూపాయల ఆర్థిక సాయం ..!**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలం లోని వెల్లుట్ల పేట   శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవాలయంలో  శ్రావణ మాస ఉత్సవాల్లో ముఖ్య అతిధిగా పాల్గొన్న రు. బిజెపి రాష్ట్ర నాయ కులు పైడి ఎల్లారెడ్డి తో మాజీ ఎంపీపీ నక్క గంగాధర్ పట్టణ అధ్యక్షుడు దివిటి రాజేష్. మండల అధ్యక్షుడు నర్సింలు తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు  ఈ సందర్భంగా పైడి ఎల్లారెడ్డి మాట్లాడుతూ రాజరాజేశ్వర ఆలయముకు 2,00,000/- రూపాయలు అందిస్తానని గుడి అభివృద్ధి కోసం అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందజేస్తానని తెలియజేశారు అనంతరం వెల్లుట్ల గ్రామస్తులు తరఫున మాజీ ఎంపీపీ నక్క గంగాధర్ మాట్లాడారు   మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో ముఖ్యంగా ఎల్లారెడ్డి నియోజకవర్గంలో మీరు సొంత నిధులతో చేస్తున్న సేవలను కొనియాడారు రానున్న రోజుల్లో కూడా మీ అంత సేవ ఏ నాయకుడు కూడా చేయ్యలేరు అని గ్రామస్తులు తరఫున శాలువాతో పైడి ఎల్లారెడ్డి సన్మానించారు కార్యక్రమంలోమండల అధ్యక్షులు నర్సింలు టౌన్ అధ్యక్షులు అగల్ దివిటీ రాజేష్, మాజీ ఎంపిపి నక్క గంగాధర్, బిజెపి మహిళా నాయకురాలు సుజాత శ్రీనివాస్ నాగిరెడ్డిపేట్ మాజీ ఎంపిపి రాజదాస్ , లింగంపేట మండల అధ్యక్షుడు క్రాంతి కుమార్ సాయి రెడ్డి , పీకే నరేష్ మండల ప్రధాన కార్యదర్శి అశోక్ బిజెపి బిజెవైఎం నాయకులు  కార్యకర్తలు , గ్రామస్తులు పాల్గొన్నారు

## నేడు నిజాంసాగర్ ప్రాజెక్టు గేట్లు ఎత్తే అవకాశం

***(మొదటి పేజి తరువాయి)***

1401.34 అడుగులు, టీఎంసీలలో 17.80 గాను 12.88 టీఎంసీల నీరు నిల్వ ఉందన్నారు. ప్రాజెక్టు లోకి వరద నీరు భారీగా వస్తూ ఉండడంతో ఏ క్షణంలోనైనా ప్రాజెక్టు గేట్లు ఎత్తి నీటిని విడుదల చేస్తామన్నారు.ఎగువ పరివాహక ప్రాంతం నుండి భారీ వరద నీరు వస్తున్న కారణంగా ఏ సమయంలోనైనా ప్రాజెక్ట్ వరద గేట్లు ఎత్తి ,మంజీర నది లోకి వదిలే అవకాశం ఉందన్నారు.  గ్రామాలలో దండోరా వేయించాల్సిందిగా సూచించడం జరిగిందన్నారు.నదీ పరివాహక ప్రాంతం లోకి పశువులు ,గొర్రెలను తీసుకెళ్లవద్దని, చేపలు పట్టేవారు, రైతులు వెళ్ల వద్దన్నారు. నిజాంసాగర్ ప్రాజెక్ట్ దిగువ  పరివాహక ప్రాంతాల గ్రామాల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలన్నారు.

## ప్రశాంత వాతావరణంలో పండగలు జరుపుకోవాలి

**- ఎస్సై అరుణ్ కుమార్**

**సూర్య పెద్ద కొడప్గల్**



రాబోయే పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్ఐ అరుణ్ కుమార్ పిలుపు నిచ్చారు. ఆదివారం పెద్ద కొడప్ గల్ మండల కేంద్రంలో ఎస్ఐ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో శాంతి కమిటీ సమావేశం జరిగింది ఈ సందర్భంగా ఎస్సై అరుణ్ కుమార్ మాట్లాడుతూ రాబోయే గణేష్ చవితి, మిలాదున్నబి పండగలను ప్రశాంత వాతావరణంలో అందరూ కలిసిమెలిసి జరుపుకో వాలని పిలుపునిచ్చారు. గణేష్ మండపాల నిర్వహకులందరూ నిబంధలను తప్పకుండా పాటించాలని కోరారు. డీజే లకు అనుమతి లేదని అన్నారు. వీలైనంత వరకు మట్టి విగ్రహాలను ప్రతిష్టించాలని కోరారు. అందరూ మతసామరస్యం తో కలిసి మెలిసి ప్రశాంతంగా సంతోషంగా పండుగలు జరుపుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సౌధాగర్ గంగారం మాజీ ఎంపీపీ ప్రతాప్ రెడ్డి గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.

## యువ ప్రో కబడ్డీ టార్నిలోని శతవాహన సైనికుల టీం కోచ్‌గా ప్రశాంత్

**సూర్య ఇందూర్**




తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ సహకారంతో యువ ప్రో కబడ్డీ లీగ్ ఛాంపియన్షిప్ ఈ నెల 27 నుండి సెప్టెంబర్ 5 వరకు హైదరాబాద్ లో నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలోని ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేసి 8 టీమ్స్ గా విభజించినారు.జిల్లా కి చెందిన కబడ్డీ కోచ్ మీసాల ప్రశాంత్ యువ తెలంగాణ ప్రో కబడ్డీ లో ( శాతవన సైనికులు ) జట్టు కు చీఫ్ కోచ్ గా నియామకం అయినారు. ప్రస్తుతం కోచ్ ప్రశాంత్ జిల్లా స్పోర్ట్స్ అథారిటీ లో కబడ్డీ కోచ్ గా విధులునిర్వర్తిస్తున్నారు.ఈ సందర్భంగా జిల్లా కబడ్డి సంఘం అధ్యక్షుడు అంద్యాల లింగయ్య కార్యదర్శి గంగాధర్ రెడ్డి కోశాధికారి సురేందర్ వైస్ ప్రెసిడెంట్ శ్రవణ్ రెడ్డి, బొబ్బిలి నరసయ్య రాజకుమార్, గంగారెడ్డి, రాజేందర్, శ్రీనివాస్,శ్రీనివాస్ రెడ్డి,హైదర్ ఆలీ,హరి చరణ్ అనురాధ, జ్యోతి సీనియర్ క్రీడాకారులు పలువురు అభినందించినారు.

## యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**సూర్య రెంజల్**



మండలంలోని దూపల్లి గ్రామ యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను అంబరాన్ని అంటే విధంగా ఘనంగా నిర్వహించారు. ఆదివారం శ్రీ కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని యాదవ సంఘం ఆధ్వర్యంలో హనుమాన్ ఆలయం వద్ద పూజా కార్యక్రమాలను నిర్వహించి పల్లకి సేవను ఊరేగింపుగా చేపట్టారు. గత కొన్ని సంవత్సరాలు నుండి గ్రామ యాదవ సంఘం ఆచారం మేరకు ప్రతి సంవత్సరం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శన, భజన మండలి గీత ఆలాపన చేస్తూ భజన కీర్తనలతో తరలి వెళ్లారు. యాదవ సంఘం సమీపంలో ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడంతో యువకులు పోటా పోటీగా పడ్డారు. అనంతరం యాదవ సంఘం ఆధ్వర్యంలో అన్న ప్రసాదన్న కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ లింగన్న యాదవ్, యాదవ సంఘం నిర్వాహకులు శంకర్, అశోక్, అబ్బన్న, దత్తు, సహదేవ్,రవి,భాస్కర్, మహిళలు, యువతులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## రహదారి మధ్యలో గుంత

### ఆదమరిస్తే ఆసుపత్రికే..

**సూర్య- నవీపేట్**



నవీపేట్ నుండి బాసర వెళ్లే మార్గంలో నవీపేట్ మండల కేంద్రంలో గల బాసర మూల మలుపు వద్ద రహదారి మధ్యలో గుంత ఏర్పడి ప్రమాదకరంగా మారింది. వర్షాలు పడినప్పుడు గుంత నిండిపోయి అలాగే మూలమలుపు కావడంతో కనిపించక బైకులపై వెళ్తున్న వాహనదారులు ఈ గుంతలో పడి గాయాల పాలైన సందర్భాలు కూడా చాలా ఉన్నాయి. ఈ గుంత ప్రమాదకరంగా ఉందని తెలిసినప్పటికీ రహదారులు, భవనాల శాఖ అధికారులు పట్టించుకోకపోవడం ఏంటని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చదువుల తల్లి సరస్వతి ఆలయానికి ఈ రోడ్డు గుండా నిత్యం అనేక వాహనాలు ప్రయాణిస్తూనే ఉంటాయి. ఇలా నిత్యము రద్దీగా ఉండే రహదారిపై గుంత ఏర్పడిన సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఆదమరిచి వాహనదారుడు గుంతలో పడితే ఆసుపత్రికి వెళ్లాల్సిందేనని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గుంతని పూడ్చి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

## ప్రమాదం అంచున కరెంటు తీగల స్తంభాలు...

**- అధికారులు మేల్కోవాలి**

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి పట్టణ సమీపంలోనీ గోల్డెన్ ఎన్ క్లేవ్ నవాబ్ వెంచర్ లో గల ఒక కరెంట్ తీగలు స్తంభాల పరిస్థితులను పరిశీలిస్తే అగమ్య గోచరంగా నెలకొన్నాయి ... ఈ పరిస్థితుల్లో భయానక వాతావరణంలో అక్కడ అటువైపు వెళ్లిటువంటి రైతులు కూలీలు ఏ సమయంలో ఎప్పుడు మీద  పడతాయా తెలవలదు ఉంటారు .., ఇకనైనా అధికారులు మేల్కొని ఈ యొక్క సమస్యను క్లియర్ చేయాలని వేడుకున్నారు

## వరద కాలవ ద్వారా నీటి విడుదల

**సూర్య బాల్కొండ /ముప్కాల్:**



ముప్కాల్ మండలంలో ని జీరో పాయింట్ వద్ద కల వరద కాలవ ద్వారా పదివేల క్యూసెక్కుల చేసినట్లు ఈఈ చక్రపాణి ఆది వారం ఒక ప్రకటలో తెలిపారు. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల నుండి దాదాపు లక్షన్నర క్యూసెక్కుల నీరు భారీగా వస్తుందని అన్నారు. ఆదివారం ఉద యం 11 గంటలకు 5000 క్యూసెక్కుల వరద నీటిని విడుదల చేశారు. వరద ప్రవాహం పెరగడంతో పదివేల క్యూసెక్కులకు చేర్చామని అధికా రులు తెలిపారు. నీటిని వదలేసే ముందు అధికారులు వరద కాలువలు ఎవరు ఉండరాదని, పసురు తిరగరాదని హెచ్చరికలు చాలు చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరేస్తాం..

**- 3 వేల కోట్లతో ఆర్మూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశా -కాంగ్రెస్ సర్కార్ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తాం**

**-కాంగ్రెస్ ది అవినీతి, బిజెపి ది దుర్నీతి - ఆరూనూరైనా ఆర్మూర్ మనదే..బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి**

**సూర్య ఆర్మూర్ ప్రతినిధి**

రాబోయే సంస్థ గత ఎన్నికల్లో గులాబీ పార్టీ జెండా ఎగరేస్తామని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన ఆర్మూర్ నియోజక వర్గంలో విస్తృతంగా పర్యటించి పలువురు నాయ కులు, కార్యకర్తలతో సమావేశమై పార్టీ బలోపే తంపై చర్చించారు. అనంతరం ఆయన మీడి యాతో మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగిరేసేందుకు స్పష్టమైన ప్రణాళికతో ముందుకు సాగుతామ న్నారు. ఆర్మూర్ కు శనిలా దాపురించిన కాంగ్రెస్, బిజెపి లతో తేల్చుకొని పీడ వదిలిస్తా మని చెప్పారు. బిఆర్ఎస్ శ్రేణులు స్థానిక సంస్థల సమరానికి సిద్ధంగా ఉన్నారని జీవన్ రెడ్డి తెలిపారు. ఆర్మూర్ నియోజకవర్గంలో మొత్తం 86 గ్రామపంచాయ తీలు, 36 మున్సిపల్ వార్డుల్లో బి ఆర్ఎస్ గెలిచి తీరాలన్న కసితో పని చేద్దామని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేసినట్లు వెల్లడించారు. కాంగ్రెస్ సర్కార్ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తామని పదేళ్లలో ఆర్మూర్ ప్రగతికి తాము చేసిన కృషిని గుర్తు చేస్తామని ఆయన పేర్కొన్నారు. మూడు వేల కోట్లతో అభివృద్ధి చేశానని చెప్పారు.



ఆర్మూర్ నియోజకవర్గానికి విద్యుత్ సబ్సిడీలు 320 కోట్లు వచ్చాయన్నారు. 62 వేల మందికి రూ 2016, రూ 416 చొప్పున ఆసరా పెన్షన్లు అందించామన్నారు. 62 వేల మంది కి రైతు బంధు ద్వారా పెట్టుబడి సాయం అందుతుందని, అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తాలను సుందరికరించామన్నారు. సిద్దుల గుట్ట కు 20 కోట్లతో ఘాట్ రోడ్డు వేయించా, సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేశా అద్భుతమైన శివాలయంగా మార్చి పర్యటక స్థలంగా తీర్చి దిద్దానని వివరించారు. నూట ఇరవై కోట్లతో పంచగూడ వంతెన కట్టించి నిజామాబాద్-నిర్మల్ జిల్లాల మధ్య దూరం తగ్గించాను.500 కోట్లతో నియోజకవర్గమంతా రోడ్లు వేయించాను. ఆలూరు వెల్మల్ నందిపేట్ సహా తొమ్మిదికి పైగా బైపాస్ రోడ్లు వేయించాలని చెప్పుకొచ్చారు. ఆర్మూర్ లో 100 పడకల ఆసుపత్రి సాధిం చామని, ఇందులో 25 వేలకు పైగా ఉచిత ప్రసవాలు జరిగి కెసిఆర్ కిట్లు అందించిన ఘనత ఉందన్నారు. అదేవిధంగా ఆర్మూర్ ను రెవెన్యూ డివిజన్ గా చేసి డుంకేశ్వర్ ఆలూరు కొత్తగా మండలాలను ఏర్పాటు చేయించినట్లు తెలిపారు. ఇంతటి అభివృద్ధి చేసి నియోజకవర్గ ప్రజల గుండెల్లో నిలిచిపోయానని అన్నారు. గత 20 నెలల్లో ఆర్మూర్ ను అందాకార మయం చేసిన కాంగ్రెస్, బిజెపిలకు మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. కాంగ్రెస్ పాలనలో ఆర్మూర్ నియోజకవర్గం పురోగతి కోల్పోయి అధోగతి పలైందని ఆరోపించారు. స్థానిక బిజెపి ఎమ్మెల్యే నిర్వాకం వల్ల నియోజకవర్గంలో అభివృద్ధి ప్రజా సంక్షేమం మాయమైపోయిందని విమర్శించారు. కాంగ్రెస్ బిజెపిలను మట్టి కల్పించడమే లక్ష్యంగా పోరాడుతామని స్పష్టం చేశారు. మళ్లీ ఆర్మూర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## చిన్నారుల స్ఫూర్తిదాయక కృషి

**సూర్య బాన్సువాడ రూరల్**



బాన్సువాడ మున్సిపాలిటీ పరిధి లోని జర్నలిస్ట్ కాలనీలోని చిన్నారు లు చూపిన చొరవ స్థానికుల ప్రశ ంసలు పొందుతోంది. తమ పార్కును అందంగా తీర్చిదిద్దు కోవడంలో వారు స్వయంగా ముందడుగు వేసి, పెద్దలకు ఆదర్శంగా నిలిచారు.వయసు చిన్నది .. ఆలోచన పెద్దది. స్టేడియం కొచ్చి ఆటలాడుకునే చిన్నారులు రఘువీన్ రెడ్డి, సన్వీస్ గౌడ్, రుత్విక్ గౌడ్, సుల్తా న్, మోనిష్ రాయ్, మణిదీప్ వంటి చిన్నారులు తమ వయస్సు చిన్నదైనా, మన స్టేడియం ను మనమే బాగు చేసుకోవాలని తమ పనితీరుతో చాటు తున్నారు.ఎవరైనా వచ్చి పార్కును శుభ్రం చేస్తారని ఎదురు చూడకుండా, పిల్లలు స్వయంగా శుభ్రపరిచారు. చెట్లు నాటారు. ఆటల కోసం సదుపా యాలు కల్పించారు. తమ చిన్నచిన్న చేతులతో చేసిన ఈ పెద్దపనులు కాలనీవాతావరణాన్ని మరింత సుందరంగా మార్చాయి. చిన్నారుల కృషి ..పెద్దలకు స్ఫూర్తి చిన్నారుల చొరవ ఒక పార్కును సుందరంగా తీర్చిదిద్దడమే కాకుండా, సమాజాన్ని మార్చే దిశగా అడుగులు వేయగలరని చూపించింది. "సేవ చేయడానికి వయసు అడ్డంకి కాదు" అనే సందేశాన్ని వారు అందించారు.

**సమాజానికి ఒక పాఠం**

జర్నలిస్ట్ కాలనీ చిన్నారుల పనితీరు, పిల్లల్లో ఉన్న బాధ్యతా భావం, బృంద కృషి శక్తిని ప్రతిబిం బిస్తోంది. వీరి కృషి చూసి స్థానికులు స్పందిస్తూ – "ప్రతి కాలనీ, ప్రతి వాడలో ఇలాంటి చిన్నారుల చొరవ సమాజంలో మంచి మార్పుకు నాంది కావాలి అని అభిప్రాయపడ్డారు.

## వివాహ వేడుకకు హాజరైన మాజీ జెడ్పిటిసి పడగేల

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం పద్మాజివాడి సింగల్ విండో మాజీ చైర్మన్ కాశీనాథ్ కుమారుని పెళ్లికి హాజరై వధూవరులను ఉమ్మడి సదాశివ నగర్ మండల మాజీ జెడ్పిటిసి పడిగేల రాజేశ్వరరావు ఆశీర్వదిం చారు. ఆయనతోపాటు గాంధారి మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు వజీర్ శివాజీ రావు నాయకులు కాసాల స్వామి టేకిర్యాల్ సుధాకర్ రావు మూడే గాం శీను ఉపాధ్యాయసంఘం జిల్లా నాయకుడు బాపురెడ్డి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శంగా నిలిచిన మహాత్మ స్వచ్ఛంద సంస్థ

**- 17వ వారానికి చేరిన స్వచ్ఛ కార్యక్రమం**

**సూర్య ఆర్మూర్ ప్రతినిధి**



పట్టణంలోని జర్నలిస్ట్ కాలనీలో ఏర్పాటుచేసిన మహాత్మా స్వచ్ఛంద సేవ సంస్థ ఆదర్శంగా నిలుస్తోంది. ప్రతి ఆదివారం స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షుడు సుంకే శ్రీనివాస్, సభ్యులు స్వయంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొని సేవలు అందిస్తున్నారు. ఆదివారం పట్టణంలోని మూడో వార్డు పరిధిలో గల శ్రీ మురళీకృష్ణ ఆలయం నవనాథ బ్రాహ్మణ సేవ సంఘం ఆవరణంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణంలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు. ఆలయాన్ని నీటితో శుభ్రం చేశారు. అంతేకాకుండా చర్చీలు, పరిసర ప్రాంతాలు ఆయా కాలనీలను గుర్తించి పరిసర ప్రాంతాలను శుభ్రం చేస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ప్రజలు రోగాల బారిన పడకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, విష కాటకాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. పేరుకుపోయిన పిచ్చి మొక్కలను పిరికివేస్తూ , నిలిచిన మురికి నీటిని తొలగిస్తున్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు సుంకే శ్రీనివాస్ మాట్లాడుతూ మా సంస్థ ఆధ్వర్యంలో చేస్తున్న సత్య కార్యక్రమం కాలనీవాసులు స్వచ్ఛంద సంస్థ సభ్యుల సహకారంతో విజయవంతంగా చేయడం జరుగుతుందన్నారు. ఇలాంటి కార్యక్రమాలను నిరంతరంగా కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు రామ్మూర్తి రాజేశ్వరరావు మోహన్ సీడ్స్ దిగంబరావ్ పుష్పాకరరావు రాజ్ కుమార్, స్వచ్ఛంద సంస్థ సభ్యులు ప్రశాంత్, వేద రాజ్ కుమార్, గణేష్, మధుసూదన్, గుర్రం రాకేష్, నరేందర్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ప్రారంభమైన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని ఆర్యవైశ్య అన్నదాన సత్ర ఆవరణలో నూతనంగా నిర్మించిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమ ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో అర్చకులు గురు ప్రార్థన, గణపతి పూజ, స్వస్తి పుణ్యవచనం, యాగశాల ప్రవేశం, లఘు పూజ, అగ్ని ప్రతిష్ట తదితర కార్యక్రమాలను నిర్వహిం చారు. అనంతరం తీర్థప్రసాదాలు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య అన్నదాన సత్ర అధ్యక్షుడు రాములు గుప్తా, కోశాధికారి చీకోటి వెంకటేశం, సభ్యులు శెనిశెట్టి రాజలింగం, కోడిపాక ఆంజనేయులు అర్చకులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**సూర్య బాన్సువాడ రూరల్**



బాన్సువాడ అయ్యప్పలయంలో శనివారం అర్ధరాత్రి వరకు శ్రీకృష్ణ జన్మాష్ట వేడుకలు ఘనంగా నిర్వ హించారు. శంకర్ గురుస్వామి ఆధ్వర్యంలో రాధాకృష్ణకి పూజలు నిర్వహించి హారతులు ఇచ్చారు. అనంతరం యువతులు పిల్లలను నృత్యాలతో ఉత్సవాలనీ అలరిం చాయి. కార్యక్రమాల్లో పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు. రాధాకృష్ణ వేష ధారణగాంచిన చిన్నారులకు బహుమతులు ప్రధానం చేశారు. ఉట్టి కొట్టి ఉట్టిలోని ప్రసాదాన్ని భక్తులకు అందించారు. కార్యక్రమంలో గురు వినయ్ స్వామి, వెంకటేశం గురుస్వామి, రాజు, ముదిరెడ్డి విటల్ రెడ్డి, మల్లికార్జున్, నాగరాజు, అశోక్ రావు ,క్షైరం కొండ గంగాధర్, ఉప్పుల లక్ష్మణ్, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన మండల ప్రత్యేక అధికారిని ప్రమీల


**సూర్య నిజాంసాగర్**



మండలంలోని బంజపల్లి, అచ్చం పేట్, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను మండల ప్రత్యేక అధికారిని ప్రమీల ఆదివారం పరిశీలించారు. లబ్ధిదా రులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా చేసి ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేసుకోవా లన్నారు. లబ్ధిదారులకు ఇండ్ల బిల్లులు త్వరగా వచ్చేలా చూడాలని గ్రామపంచాయతీల కార్యదర్శులు భీమ్ రావు, తుకరాం లకు సూచిం చారు.గ్రామాల్లో వర్షాలకు దెబ్బతిన్న ఇండ్లను పరిశీలించారు. అచ్చంపేట్ శివారులోని నాగమడుగు లో లెవెల్ బ్రిడ్జి ని సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు ఎంపీడీవో గంగాధర్, పాల్గొన్నారు.

## వివాహ శుభకార్యంలో పాల్గొన్న అఖిలపక్ష నాయకులు

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు నాగర్తి సాయిరెడ్డి- భాగ్యలక్ష్మి దంపతుల కుమార్తె రుతిక రెడ్డి వివాహం రాజశేఖర్ రెడ్డి తో ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక ఎస్వి గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ శుభకార్యానికి మండలంలోని రామే శ్వర్ పల్లి మాజీ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తక్కల్ల నర్సారెడ్డి, రైతు బంధు మాజీ గ్రామ అధ్యక్షుడు తక్కల్ల బాపురెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు కుంట లింగారెడ్డి, మాజీ ఎంపీటీసీల ఫోరం దాయా రి సాయి రెడ్డి, జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నంద రమేష్, సీనియర్ న్యాయవాది గజ్జల బిక్షపతి, మండలంలోని అన్ని గ్రామాల సొసైటీ చైర్మన్లు, అఖిలపక్ష నాయకులు, అధికారులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

## అన్నా బాపు సారే విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు

**సూర్య నిజాంసాగర్**



జుక్కల్ మండలంలోని హంగార్గా గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన అన్నా భావు సాతే విగ్రహాన్ని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకా ంతరావు ఆదివారం ఆవిష్కరించారు. విగ్రహా విష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై విగ్రహాన్ని ఆవిష్క రించి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మాట్లాడుతూ సాహిత్యరత్న లోక షాహీర్ అన్నా భావు సాతే 105వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహా ఆవిష్క రణ చేయడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కు మహిళా సోదరీమణులు రాఖీలు కట్టి హారతి ఇచ్చి అభివాదం తెలిపారు.

# స్వదేశీ జాగరణ మంచ్ ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఆదివారం స్వదేశీ జాగరణ మంచ్ ఆధ్వర్యంలో జిల్లా కార్యకర్తల సమావేశం నిర్వహించారు.రానున్న రోజుల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై విస్తృత స్థాయిలో చర్చించారు. ఈ సందర్భంగా సమావేశం అనంతరం స్వదేశీ జాగరణ మంచ్ తెలంగాణ రాష్ట్ర సహ సంయోజక్ అశోక్ జీ విలేకరులతో మాట్లాడుతూ.. ప్రజలు తప్పనిసరిగా స్వదేశీ వస్తువులను మాత్రమే కొనుగోలు,అమ్మకాలు చేయాలన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను మరింత పటిష్టం చేసి ట్రంప్ టారిఫ్ లకు సమాధాన మివ్వాలని ప్రజలకు పిలుపునిచ్చారు. చైనా, అమెరికా,టర్కీ బయ్ కాట్ తమ నినాదంగా తీసుకొని దేశభక్తిని చాటాలన్నారు.



ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక, రాజకీయ అనిశ్చితులు పెరుగుతున్న ఈ కాలంలో... వ్యాపార మార్గాలు, చెల్లింపు విధానాలు, కరెన్సీలు ఆయుధాలుగా మారుతున్నాయన్నారు. అమెరికా, పాశ్చాత్య దేశాలు రక్షణాత్మక విధానాలు అవలంబిస్తూ అధిక పన్నులు, అన్యాయ పూర్వక అడ్డంకులతో ప్రపంచ ఎగుమతులను అడ్డుకుంటున్నాయని తెలిపారు. మరోవైపు, చైనా వంటి దేశాలు అధిక ఉత్పత్తి సామర్థ్యాన్ని ఉపయోగించి అతి తక్కువ ధరలో, నాసిరకం వస్తువులను డంప్ చేస్తూ, మన తయారీ రంగాన్ని బలహీనపరుస్తున్నాయని, ఇలాంటి పరిస్థితుల్లో స్వదేశీ ఆచరణ మన జాతీయ ప్రయోజనాలను కాపాడే ప్రధాన ఆయుధమన్నారు. అంతే కాకుండా విదేశీ వస్తువుల విని యోగాన్ని తగ్గించడం, ముఖ్యంగా చైనా, టర్కీ వంటి శత్రుత్వ దేశాల వస్తువులు, సేవలను బహిష్కరించడం, విదేశీ విశ్వవిద్యాల యాల్లో చదువుకు బదులుగా భారత విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం, స్థానిక ఉత్పత్తులు, శిల్పులను ప్రోత్సహించడం వంటి చర్యలు అవసరమని గుర్తు చేశారు.ఇవి దేశ ఆర్థిక శక్తిని పెంచి, స్థానిక ఉపాధి, వికేంద్రీకృత అభివృద్ధిని ప్రోత్సహిస్తాయన్నారు.

# బ్యాడ్మింటన్ క్రీడా పోటీలకు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా జట్ల ఎంపిక

**సూర్య ఇందూర్**



ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘం ఆధ్వర్యంలో జిల్లా మహిళా మరియు పురుషుల క్రీడాకారుల ఎంపికలను జిల్లా క్రీడా మైదానంలో నిర్వహించడం జరిగింది. ఎంపికలకు ఉమ్మడి జిల్లాల నుండి క్రీడాకారులు పాల్గొనడం జరిగింది, ఈ ఎంపికలకు ముఖ్యఅతిథిగా జిల్లా %ఔూ% పవన్ కుమార్ విచ్చేసి క్రీడాకారులను పరిచయం చేసుకోవడం జరిగింది. పవన్ కుమార్ మాట్లాడుతూ తాను కూడా మొదట బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారున్నని,బాల్ బ్యాడ్మింటన్ క్రీడలో ఎన్నో పథకాలు సాధించానని గుర్తుకు చేసుకోవడం జరిగింది. క్రీడాకారులు జరగబోయే రాష్ట్ర స్థాయి క్రీడల్లో మంచి ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని క్రీడాకారులకు తెలిపారు. జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్యామ్ మాట్లాడుతూ బాల్ బ్యాడ్మింటన్ క్రీడకు పూర్వ వైభవం తీసుకొచ్చే విధంగా జిల్లా సంఘం కృషి చేస్తుందని రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో పథకాలు సాధిస్తుందని, జిల్లా క్రీడా మైదానంలో బాల్ బ్యాడ్మింటన్ కోర్టుకు స్థలాన్ని కేటాయించాలని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి గారికి తెలియజేయడం జరిగింది. జిల్లా సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన డివైఎస్ఓ పవన్ ను శాలువతో సన్మానించడం జరిగింది. ఎంపికైన క్రీడాకారులకు శిక్షణ శిబిరాన్ని నిర్వహించి తుది జట్టును ఎంపిక చేయడం జరుగుతుంది .ఎంపికైన క్రీడాకారులు ఈనెల 22వ తేదీ నుండి 24వ తేదీ వరకు గోలేటి ,కొమరం భీమా ఆసిఫాబాద్ జిల్లాలో జరిగే 71వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సీనియర్ మహిళా మరియు పురుషుల బాల్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీలకు జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారు.ఎంపిక కార్యక్రమంలో జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్యామ్ ,కామారెడ్డి జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి,కోశాధికారి రాజేశ్వర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగేష్,,కార్యవర్గం సభ్యులు భాగ్యశ్రీ, గీత, సింధుజ, మరియు సీనియర్ క్రీడాకారులు ఆనంద్, కార్తిక్,సాయికుమార్, పూజ పాల్గొన్నారు.

## మండప నిర్వాహకులు పోలీసులకు సహకరించాలి

**- ఎస్సై ఆంజనేయులు**

**సూర్య- బిక్కనూర్**



వినాయక చవితి సందర్భంగా వినాయక మండప నిర్వాహకులు పోలీసులకు సహకరించి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని, ఎస్సై ఆంజనేయులు తెలిపారు. శనివారం మండల కేంద్రంలో శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండపాలు ఏర్పాటు చేసుకునే వారు స్థానిక పోలీస్ స్టేషన్ లో పర్మిషన్ తీసుకోవాలని, మండపాల వద్ద, విగ్రహ ప్రతిష్ట సమయంలో, నిమజ్జన సమయంలో డిజే లు ఉపయోగించవద్దని, డీజే లు ఉపయోగిస్తే గుండెపోటుతో బాధపడే వారికి ఇబ్బందులు తలెత్తుతాయని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం భక్తి శ్రద్ధలతో వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రెండవ ఎస్ ఐ నరేందర్, పోలీస్ సిబ్బంది, అఖిలపక్ష నాయకులు, వినాయక మండప నిర్వాహకులు పాల్గొన్నారు.

## చెరువులో పడి జాలరి మృతి

**సూర్య- నవీపేట్**

చేపల వేటకు వెళ్లిన వ్యక్తి ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందిన సంఘటన శుక్రవారం మండలంలో చోటుచేసు కుంది. ఎస్సై తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన గుడిమెట్ల శంకర్ (45) శుక్రవారం సాయంత్రం అనం తగిరి శివారులో గల చింతలచెరువులో



చేపలు పట్టడానికి వెళ్లి ప్రమాదవ శాత్తు చెరువులో పడి మృతి చెందాడు. ఆదివారం శవం నీటి పైకి తేలగా కుటుంబ సభ్యులు శంకర్ మృతదేహంగా గుర్తించారు. కుమారుడు కార్తీక్ ఫిర్యాదు మేరకు పంచనామ నిర్వహించి కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

## ముస్త్యాల గ్రామంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ

**- గ్రామ అధ్యక్షుడు సుందిళ్ల కృష్ణ**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలో ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు, తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య ఆధ్వర్యంలో కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల కన్వీనర్ పెరుమాళ్ళ మహేశ్వరరావు, రామగిరి నాగరాజు, నడిపెల్లి రాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి జక్కుల యాదగిరి, సుధామల మొగిలి, సుందిల్ల సురేష్, సంకరి పోతరాజు, సుందిల్ల రామ్, గోసిక సురేష్, మచ్చ రవీందర్ పాల్గొన్నారు.

## తెలంగాణ యువ ప్రో కబడ్డీకి నూకలమర్రి వాసి ఎంపిక

**సూర్య, వేములవాడ**

వేములవాడ మండలంలోని నూకలమర్రి గ్రామ కబడ్డీ క్రీడాకారుడు చందనం ప్రశాంత్ తెలంగాణ యువ ప్రో కబడ్డీ జట్టులో స్థానం దక్కించుకున్నా డు. ఈ సందర్భంగా గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ప్రశాంత్ గతములో జాతీయ స్థాయిలో కబడ్డీలో పాల్గొని మా గ్రామానికి పేరు తెచ్చారు.ఇపుడు ఆగస్టు నెలలో 24నుండి ప్రారంభం కానున్న తెలంగాణ యువ ప్రో కబడ్డీ జట్టులో స్థానం దక్కించుకునందుకు ప్రశాంత్ ను జిల్లా యువజన సంఘాల అధ్యక్షుడు సోమినేని బాలు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ప్రపంచ స్థాయిలో కబడ్డీలో పాల్గొని, గ్రామానికి పేరు తేవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## సబ్సిడీ పై వ్యవసాయ పనిముట్లకు దరఖాస్తులకు ఆహ్వానం

**- మండల వ్యవసాయ అధికారి ఎం సురేష్ రెడ్డి**

**- చివరి తేదీ 23 వరకు**

**సూర్య, ఇల్లంతకుంట**

మండలంలోని రైతులు వ్యవసాయ పనిముట్ల కోసం దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఎం సురేష్ రెడ్డి ఆదివారం ప్రకటనలో తెలిపారు. 2025-26 సంవత్సరానికి గాను ఐదు ఎకరాల్లోపు ఉన్న ఎస్సీ, ఎస్టీ మహిళా రైతులకు 50శాతం రాయితీ, ఇతర రైతులకు 40 శాతం రాయితీపై వ్యవసాయ పరికరాలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# నాణ్యమైన బొగ్గును సరఫరా చేసేందుకు సమగ్ర చర్యలు చేపట్టాలి

**- ఈడీ బదావత్ వెంకన్న జాదవ్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ద్వారా నాణ్యమైన బొగ్గును సరఫరా చేసేందుకు సమగ్ర చర్యలు చేపట్టాలని ఈడీ(కోల్ మూమెంట్), చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బదావత్ వెంకన్న జాదవ్(ఐఆర్ టిఎస్) అన్నారు. సింగరేణి సంస్థ కొత్తగూడెం లోని ప్రధాన కార్యాలయంలో క్వాలిటీ విభాగంతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ కీలక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా 17 ఓపెన్ కాస్ట్, 22 అండర్ గ్రౌండ్స్‌లోని కోల్ సీమ్స్‌లో కోల్ గ్రేడేషన్, గ్రేడ్ స్లిప్పేజ్ లేకుండా కస్టమర్లకు అంగీకరించిన స్థాయి నాణ్యత కలిగిన బొగ్గు సరఫరా చేసి, జరిమానాలు లేని విధంగా క్వాలిటీ మెకానిజం పటిష్ట చేయాలని, కోల్ కస్టమర్లను తిరిగి ఆకర్షించే మార్కెటింగ్ వ్యూహాలు రూపొందించడం, కొత్త కస్టమర్ బేస్ పెంపుతో పాటు నాణ్యత హామీ ఇవ్వడం, మైనింగ్ ఆపరేషన్స్ సమయంలో బొగ్గు నాణ్యత కాపాడేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. క్వాలిటీ రివ్యూ మీటింగ్ ఆధ్వర్యంలో అన్ని ఏరియా జీఎంలతో, కార్పొరేట్ జీఎం (క్వాలిటీ) సమన్వయంతో నిర్వహించటం, యాక్షన్ టేకెన్ రిపోర్ట్ (ఏటిఆర్) సమర్పణ, బొగ్గు నాణ్యత పరిరక్షణ, కస్టమర్ నమ్మకం పెంపు, మార్కెటింగ్ వ్యూహాల బలోపేతం దిశగా మరింత సమగ్ర చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో కార్పొరేట్ జీఎం (క్వాలిటీ) రవికుమార్, కొత్తగూడెం రీజియన్ జీఎం (క్వాలిటీ) వెంకటరమణ, డీజీఎం (అనలిటిక్స్) లోకనాథ్, డీజీఎం (మార్కెటింగ్) సురేంద్రరాజు తదితరులు పాల్గొన్నారు.

# అందరం ఒకటైతే విజయం మనదే

**- చిట్ల శ్రీనివాస్ ముదిరాజ్**

**సూర్య ఓదెల**



మండలంలో అత్యధికంగా ఉన్న ముదిరాజులు ఒకతాటిపై వచ్చి స్థానిక సంస్థల ఎన్నికల్లో మన సత్తా ఏమిటో చూపించాలని జిల్లా మత్స్య సహకార సంఘం డైరెక్టర్ చిట్ల శ్రీనివాస్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజులలో ఉద్యోగులు,న్యాయవాదులు, విద్యావంతులు, రాజకీయనాయకులు, అన్నదాతలు, వ్యాపారులు, ప్రజా ప్రతినిధులతో పాటుగా వివిధ రంగాల్లో ఉన్నవారందరూ ఐక్యంగా ఉండి మండలంలో స్థానిక సంవత్సర ఎన్నికల్లో మన సత్తా చాటాలని, ప్రతి గ్రామంలో వార్డ్ మెంబర్ నుండి ప్రతి పదవికి పోటీ చేసిన ముదిరాజులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకునే బాధ్యత మన పై ఉందని ఆయన అన్నారు.ఒకరి కింద బానిసలై బతకాల్సిన అవసరం మనకు లేదని, మన మంతా ఒకే తాటిపైకి వస్తే అన్ని పదవులు చేపట్టవచ్చు అని అన్నారు. అదేవిధంగా ముదిరాజ్ హక్కులను సాధన అనేదే ప్రధాన భూమిక పోషించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. అదేవిధంగా ఒకే ముదిరాజ్ సంఘం ఒకే పోరాటం అనే నినాదంతో ముందుకు సాగితే ప్రతిదీ సాధ్యమే అని గమనించాలని, ప్రతి ఒక్క ముదిరాజ్ కలిసికట్టుగా మన ముదిరాజులు ఎక్కడ ఏ గ్రామంలో పోటీ చేసిన వారికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ వారి గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని,అదేవిధంగా స్థానిక సంస్థలపై దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు.

## టియుడబ్ల్యూజే (ఐజేయు)2 నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**సూర్య గంభీరావుపేట**

టీయూడబ్ల్యూజే (ఐజేయు)2 గంభీరావుపేట నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. అధ్యక్షుడిగా అబ్దుల్ రహీం, ఉపాధ్యక్షు డిగా బొంగు మల్లేశం యాదవ్, ప్రధాన కార్యదర్శిగా చేపూరి సంతోష్ చారి, కోశాధికారిగా నారో జు నరేష్ చారి, సంయుక్త కార్యదర్శిలుగా పల్లె శ్రీనివాస్, బ్రహ్మాచారి అర్జు న్ రెడ్డి, సలహాదారులుగా సిరిపురం అంజయ్య, పెరియర్ రామస్వామి, ఏడబోయిన శంకర్, రమేష్, గణేష్, కార్యవర్గ సభ్యులుగా ఎడబోయిన నారాయణ, షేక్ షబ్బీర్, మిట్టపల్లి బాలరాజు, భరత్, తోక దేవదాస్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.